

ఇది నిజమైన చీమల దండు కానే కాదు



ఇంద్ర ధనస్సులన్నీ ఓ చోట పేరిస్తే.



ఘాటైన మసాలా చిత్రం

## కళ్లు చెదిరే కళాకృతులు

# చూసొద్దామా..!

**బెంగళూరు(హెబ్బాళ), న్యూస్‌టుడే:** ఒక ఇంద్ర ధనస్సును చూస్తేనే అద్భుత మనిపిస్తుంది.. కానీ అక్కడ వందలాది ఇంద్ర ధనస్సులను ఒకేసారి చూస్తాం. చూసేందుకు అందమైన రాతి విగ్ర హంలా ఉంటుంది... పట్టుకొంటే ఓ వైపు జరజరా జారిపోతుంది. చీమల దండు మెల్లిగా కదులుతున్నట్లే ఉంటుంది.. కాని ఎంతసేపైనా అలానే ఉంటాయి. మొత్తంగా మహాభారతం లోని మయసభను వీక్షించిన అను భూతి మాత్రం తప్పక కలుగు తుంది. అయితే ఈ చిత్రలో కొన్ని సృష్టించింది మయుడు కాదు కాని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన 35 మంది కళాకారులు తమ మస్తిష్కంలో మొగ్గతొడిగిన సృజనలకు అంద మైన రూపాలని చ్చారు. వాటిని 'ఆర్ట్ బెంగళూరు" పేరిట ఈనెల 21 నుంచి ఆవిష్కరించేందుకు సిద్ధంగా ఉంచారు. యస్‌బ్యాంకు, ప్రెస్టేజ్ సమూహ సంస్థలు సంయుక్తంగా స్థానిక యూబీ సిటీ, సబ్‌లైమ్ కళా ప్రాంగ ణంలో నిర్వహించే ఈ కళా ఉత్సవంలో కెనడాకు చెందిన కెవిన్ కెల్లి, బీజింగ్‌కు చెందిన లి హాంగబో, ఫ్రాన్స్ కళాకారుడు నికోలస్, బెంగళూరు, చెన్నై, పుణె, అహ్మదాబాద్, దిల్లీలకు చెందిన మరో 32మంది కళాకారులు తయారు చేసిన కాగితం, రాతి, లోహ కళాకృతులు, గీసిన రంగుల చిత్రాలు అద్భుతంగా కనువిందు చేయనున్నాయని మేళా నిర్వాహకులు ఉజ్మా ఇర్ఫాన్ ఇక్కడ తెలిపారు. ఈ నెల 30 వరకు ప్రతి రోజు ఉదయం 9 నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ చిత్రాలను తిలకించే అవకాశం ఉంది.



నిజం...ఇవి పేపరు కళాకృతులే



అబ్బురపరిచే ఆలోచనకు ఆకృతి



పక్ష్యాదుల ప్రేమకు కళా రూపం



భళారే ..వి'చిత్రం'